# అధిపతి మరియు రక్షకుడు

## (Prince and Savior)

### ప్రవచనము

**మెస్సీయ - క్రీస్తు**

యెష్షయి మొద్దు నుండి చిగురు పుట్టును. వాని వేరుల నుండి అంకురము ఎదిగి ఫలించును. యెషయా 11:1

యెష్షయి కుమారుడగు దావీదునకు ఇవ్వబడిన దేవునినిబంధనను 2 సమూ. 7:11-16లో చూడండి.

సొలొమోనుకు దావీదు ఇచ్చిన ఆజ్ఞ. 1 దిన. 28:5-10 గమనిక: ‘‘అతడు ధైర్యమువహించి నా ఆజ్ఞలను నా న్యాయ విధులను అనుసరించిన యెడల’’ సొలొమోను దేవునిరాజ్యముపై రాజై యుండును. 1 దిన. 29:23

కన్యయైన మరియకు లూకా 1:32, 33

కీర్తనలు 132:11,12

మెస్సీయ వచ్చునప్పుడు మాకు సమస్తమునుతెలియజేయును.యోహాను 4:25

అవును ప్రభువా, నీవు లోకమునకు రావలసిన దేవుని కుమారుడవైన క్రీస్తువని నమ్ముచున్నాను. యోహాను 11:27

మెస్సీయ క్రైస్తవులకు ఒక రాజును మరియు ప్రధాన యాజకుడ్ని ఇచ్చెను.

### యోహాను సువార్త

**ప్రభువు అధిపతి రాజు** సత్యము1:17,18

యేసు యొక్క జీవము మానవుల జీవము నకు వెలుగైయుండెను. 1:1-4; 8:12 (జీవ నియమము-గలతీ. 6:2; యాకోబు 4:12)

మీరు నా వాక్యమందు నిలచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్య మును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్ములనుస్వతంత్రులనుగా చేయును. 8:31,32

యేసు యొక్క నాయకత్వపు ఆలోచనా విధానము: ‘‘ముఖ్య పీఠము’’ అనే దానికి వ్యతిరేకముగా “తువాలు మరియు పళ్లెము.”గొఱ్ఱెలకు మంచి కాపరి. 10:10, 11. ద్రాక్షవల్లి. 15:5.

నేనే మార్గము, సత్యము, జీవము. 14:6.

ఆయన క్రైస్తవులకు ప్రభువు రాజు. 13:13; 18:37.

మన ఆత్మలకు తండ్రియైన దేవుని యింటికి నమ్మకస్థులైన క్రైస్తవులను నడిపించటానికి యేసు తిరిగివస్తాడు. 17:22-35.

యేసు యాజకత్వములోని కృప.యోహాను 1:17

దేవుని పిల్లలగుటకు అధికారము. యోహా ను 1:12

విశ్వాసులు మరణములో నుండి జీవము లోనికి దాటగలరు. యోహాను 5:24

తిరిగి జన్మించుట. యోహాను 1:13;3:3-8

ఇందు కోసరమే నేను వచ్చితిని.యోహాను 12:27

### అపొస్తలుల కార్యములు

**యేసును దేవుడు ప్రభువుగాను, క్రీస్తు గాను నియమించెను. 2:36**

దేవుడాయనను అధిపతినిగాను, రక్షకుని గాను, తన దక్షిణహస్త బలముచేత హెచ్చించెను. 5:31

రాజైన దావీదుతో చేసిన దేవుని నిబంధనలు నెరవేర్చబడుతూఉన్నాయి.2:29,30

పెంతెకొస్తు నిమిత్తము కూడుకొనిన యూదుల యొక్క సువార్తీకరణ కార్య క్రమమును రాజైన యేసు పరిశుద్ధాత్మ ద్వారా నడిపించాడు. 2:5-12

ఆయన శరీరమని పిలువబడుచున్న సంఘము అనగా ‘‘బయటకు... పిలువ బడిన’’ వారి కొరకు రాజైన యేసు సూచనలను సిద్ధము చేసెను. 2:42-44

మరి ఏ నామమున రక్షణ పొందలేము.

అపొ. కార్య. 4:12

రక్షకుడు 4:31; 15:11

యేసు తన స్వంత యాజకత్వము నిమిత్తము‘‘ప్రాయశ్చిత్తార్థబలి’’యై యుండెను. 20:28

పాపముల క్షమాపణ. 22:16

నీతిమంతులుగా తీర్చబడుట. 13:38,39

సమాధానము. 10:36

### హెబ్రీ పత్రిక

దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచునది; నీ రాజదండము న్యాయార్థమయినది. 1:8

నేను నీ శత్రువులను నీ పాదములకు, పాదపీఠముగా చేయువరకు నా కుడి పార్శ్వమున కూర్చుండుము. 1:13

అయితే క్రీస్తు కుమారుడైయుండి ఆయన ఇంటి మీద నమ్మకముగా ఉన్నాడు. 3:6

మన విశ్వాసమునకు కర్తయు, దాని కొనసాగించువాడు. 12:2

గొఱ్ఱెల గొప్ప కాపరి. 13:20

యేసు, మెల్కీసెదెకు యొక్క క్రమము చొప్పున నిరంతరము యాజకుడై యున్నాడు. 5:6; 7:1

క్రొత్త నిబంధనకు మధ్యవర్తి. 8:6

ఇప్పుడు మన కొరకు దేవుని సముఖమునందు కనబడును. 9:24

2:14-18; 4:14-16; 5:7-10; 10:19-23 చూడుము.

**యేసుక్రీస్తు యొక్క ప్రస్తుత పాత్రలు, అధిపతి మరియు రక్షకుడు.**

ఇంతకు ముందు ఉన్న పటము అపొస్తలుల కార్యములు ఒకటి మరియు రెండు అధ్యాయముల నుండి పాఠమును బోధించే ఒక బోధకునికి సహాయము చేయుట కొరకై రూపొందించబడింది. యేసుక్రీస్తు మన ప్రభువుగాను మరియు క్రీస్తుగాను లేదా అధిపతిగాను మరియు రక్షకునిగాను పరిపాలించే పరిపాలన యొక్క ప్రారంభమే ఇది (అపొ. కార్య. 5:31). క్రైస్తవులైన మనము మన ప్రభువుగా ఉన్న యేసు పాత్రయందు ఆసక్తిని కలిగియున్నాము; అయినప్పటికి, పెంతెకొస్తు దినమున ఆరాధించుటకు యెరూషలేముకు వచ్చిన యూదులకు కలిగిన మెస్సీయ యొక్క ప్రత్యక్షతలోని ఆవశ్యకతను మనము అభినందిస్తాము. "రాబోవు వాడు" అనేది మనము అపొస్తలుల కార్యములను చదువుతుండగా మన మనస్సులో ఉంచు కోవలసిన ఒక పాతనిబంధన ప్రవచనము. చార్టులోని మొదటి వరుస ఈ ప్రవచనమును చిత్రిస్తుంది.

అపొస్తలుల కార్యములను చదువుట కొరకైన బైబిలు వ్యాఖ్యాన సహిత సూత్ర మును చివరి మూడు వరుసలు ఉదహరిస్తాయి. ఈ సూత్రలు 1వ భాగములో "ఒక వృత్తాంతమును చదవడమెలా" అనే మూడవ పాఠమునందున్న సూత్రములకు తప్పక జోడించబడవలెను. సూత్రమేమిటంటే; మనం అపొస్తలుల కార్యమును చదువుటకు ముందు దానిలోఉన్న అంశమును గూర్చి సువార్తలలో యేసు ఏమి బోధించెనో దానిని అర్థంచేసుకొనవలసియున్నది. ఈ పటములో రెండవ వరుసను చూడండి.

ఆ తరువాత, మన అంశము అపొస్తలుల కార్యములలో పరిచయం చేయబడి పనిచేయబడటం జరిగింది, అది మూడవ వరుసలో ఉన్నది. చివరిగా, సువార్తలలో యేసు ఏమి బోధించాడో దానిని గూర్చిన లోతైన ఆత్మీయ అవగాహనను మనము పొందడానికి మరియు ఆయన బోధించినది అపొస్తలుల కార్యములలో ఎలా పని చేసెనో తెలుసుకోవడానికి మనము పత్రికలను అధ్యయనము చేయవలసిన అవసరము ఉన్నది. నాల్గవ వరుసను చూడండి. పటములో వర్ణించబడిన సూత్రము క్రైస్తవుల కొరకైన అపొస్తలుల కార్యములలో తెలియపర్చబడిన వేదాంతము, నీతిశాస్త్రము మరియు అభ్యాసము అనే వాటినన్నిటికి అన్వయించబడుతుంది.

ప్రభువైన యేసుక్రీస్తును అధిపతిని (రాజు)గాను మరియు రక్షకుని (యాజకుడు) గాను అర్థం చేసుకొనుటకు ఈ ప్రత్యేకమైన పటము రూపొందించబడింది. పటములోని మొదటి వరుసలోని పై భాగము యేసు యొక్క రాజరికమును రాజైన దావీదుతో దేవుడు చేసిన నిబంధనలకు మరియు ప్రవచనములకు క్లుప్తంగా జోడింప చేస్తుంది. క్రింది భాగంలో క్రీస్తు (గ్రీకు) అయిన మెస్సీయా (హెబ్రూ) రాక కొరకు తీవ్రంగా ఎదురుచూస్తున్న యూదుల సాధారణ వైఖరిని మనము చూడగలము.

రెండవ వరుసలో పై భాగమందు యేసు తనను తాను ప్రభువుగాను, రాజుగాను మరియు అధిపతినిగాను ఎలా కనుపరచుకొనెనో మనం అర్థం చేసుకొనుటకు సహాయ పడేలా యోహాను సువార్త వాడబడింది. రెండవ వరుసలోని క్రింది భాగంలో యేసు యాజకత్వము ఎలా ఉండునో మనము చూస్తాము; అంటే మనము అపొస్తలుల కార్యములను చదువుతుండగా రక్షకునిగా యేసు యొక్క పని తప్పక గ్రహించ బడవలెను. మరొక మాటలో, సువార్తలలో యేసు తన పాత్రను మన రాజుగా మరియు అధిపతిగా వివరించిన విధానంలో అపొస్తలుల కార్యములు అని పిలువబడుతున్న లూకా రచనలో ఆయన ఆ విధంగా పనిచేయుచుండెనని మనం గ్రహించవలసిన అవసరత ఉన్నది.

మూడవ వరుసలో మనము అపొస్తలుల కార్యముల వాస్తవ పఠనమునకు వచ్చితిమి. పరలోకమందును మరియు భూమి మీదను యేసునకు సర్వాధికారము ఇయ్యబడియున్నది ఇక్కడే. అపొస్తలుల కార్యములను చదవడానికి ఆత్మీయ విధానము ఏమిటంటే యేసు, దేవుని కుడిపార్శ్వమున ఉండి అపొస్తలుల కార్య మందలి దేవుని యొక్క గొప్ప సువార్తీకరణ కార్యక్రమమును నడిపిస్తున్నాడని మనల్ని మనం ఆయనను చూసే స్థితిలో ఉంచుకోవాలి. పరిశుద్ధాత్మ సహాయముతో మన ప్రభువు చేత పరలోకము నుండి కార్యక్రమము నడిపించబడుతుంది.

నాలుగవ వరుసలో పైభాగంలో, హెబ్రీ పత్రికలో రాజుగా ఉన్న యేసు పాత్రను గూర్చిన కొన్ని ప్రాముఖ్యమైన వివరములను మనము అర్థము చేసికొనగలము. అలాగే క్రింది భాగములో యేసు, క్రైస్తవుల ప్రధాన యాజకుడని మనము తెలిసికొంటాము. యేసు తన సొంత యాజకత్వము నిమిత్తము చేసిన తన రక్తఅర్పణమును గూర్చి కూడా మనము తెలిసికొంటాము. అదే సమయంలో యేసు రక్తమందలి దేవుని క్రొత్త నిబంధనను గూర్చి మనము గ్రహిస్తాము. దేవుడు యేసు యాజకత్వము ద్వారా తన క్రొత్త నిబంధనను మనకు అనుగ్రహించాడు. మనము హెబ్రీ పత్రికను అపొస్తలుల కార్యములు మరియు సువార్తలతో పాటు అధ్యయనం చేయకపోతే, యేసు యొక్క రెండు పాత్రలైన అధిపతి మరియు రక్షకుడు అనే వాటిని గూర్చిన అద్భుతమైన వివరములను చాలా కొద్దిగా మాత్రమే తెలిసికుంటాము. యేసు యొక్క యాజకత్వము పూర్తిగా హెబ్రీ పత్రికలో మాత్రమే వివరించబడింది.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. పటములోని అంశాలను చదవడానికి దయచేసి సూచనలను చూడండి.
   ఎ. పటము ఎందుకు రూపొందించబడినది?
   బి. రెండవ వరుసలో ఉన్న లేఖనములను మనము సరిగా అర్థం చేసికొను నిమిత్తం మొదటి వరుసలోని సమాచారము మనకెంత వరకు అవసరము?
   సి. చార్టులో ప్రతి వరుసలో పై భాగము మరియు క్రింది భాగము ఉందని గమనించండి. దావీదుకు చేయబడిన వాగ్దానములను నెరవేర్చుటకుమరియు మెల్కీసెదెకు క్రమము చొప్పున ప్రధానయాజకునిగా మారటానికి మెస్సీయా వచ్చెనని మనం అర్థం చేసికొంటు

న్నాము. ఒక్కొక్క భాగము యేసు ఇప్పుడు ఏమి చేస్తున్నాడో దానిని గురించిన సమాచారమును బయలు పరుస్తుంది. "మెస్సీయ రావడం"లో గల ఉద్దేశము ఏమైయుండెను?

2. అపొస్తలుల కార్యములను చదవడానికి మంచి సూత్రములను ఉపయోగించేలా చివరి మూడు వరుసలు మనకు సహాయముచేస్తాయి. సూచించబడిన సూత్రము ఏమిటి?

3. లూకా తాను అపొ. కార్య. 2:29-36 నమోదు చేసిన సమయంలో అపొ. కార్యముల గ్రహీత థెయొఫిలాకు ఏమి తెలుసని తలంచాడు? థెయొఫిలాకు తెలిసిన ఆ నాలుగు వరుసలను అపొస్తలుల కార్యములు చదివే నేటి శ్రోతలు ఎరుగని వారైతే, వారు తప్పక పరిశీలన చేయవలసి యున్నదా?

4. పై ప్రశ్నకు మీరు జవాబు ఇవ్వడానికి ఎంచుకున్న వరుసలోని సమాచార సందర్భములో మరియ అని పేరుపెట్టబడిన కన్యక యొక్కపాత్ర ఏమైయుండెను?

5. యేసు నాయకత్వమును గూర్చిన రెండవ వరుసలోని యోహాను సువార్త సమాచారమును ఆధారం చేసుకుని, ఒక పౌరుడు రాజుతో ఏ విధమైన సంబంధ మును ఆశిస్తాడు?

6. యేసు ఒకే సమయంలో అధిపతి మరియు రక్షకుడైయున్నాడు. ఆయన యొక్క రెండు పాత్రలలో ఉన్న వ్యత్యాసమును మనము ఎలా గ్రహించగలము? మరొక మాటలో, ఆయన మన అధిపతిగా ఏమి చేస్తున్నాడు మరియు ఆయన మన రక్షకునిగా ఏమి చేస్తున్నాడు?

7. యేసు యొక్క నాయకత్వపు విధానమును మరియు ఆయన వ్యక్తిత్వమును మనం గ్రహించిన తరువాత, ఆయన సిలువ వేయబడి చంపబడునట్లు సహాయ పడిన "దుష్టులైన మనుష్యులను" గూర్చి ఆయన ఏమిచేయాలని మనము ఆశిస్తాము?

8. అపొస్తలుల కార్యములు, రెండవ అధ్యాయము ప్రకారము 3,000 మంది రక్షింపబడిన ప్రజల క్రొత్తజన్మ వెంటనే వారి కొరకు రాజైన యేసు నిర్వహించిన కార్య క్రమము ఏమై యుండెను?

9. అపొస్తలుల కార్యములలో ప్రవచనము నెరవేర్చబడుతూ ఉండటాన్ని గూర్చిన వివరాలను తన పాఠకులకు ఇవ్వడం లూకాకు ఎందుకని ప్రాముఖ్యమై యుండెను?

10. అపొస్తలుల కార్యములు ఒకటి మరియు రెండు అధ్యాయముల అధ్యయనం తరువాత "ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము" అనే ప్రకటనతో మనము ఎందుకు ఏకీభవించగలము అపొ. కార్య. 4:12?

11. అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయము యొక్క మన అధ్యయనముతో పాటుగా హెబ్రీ పత్రిక యొక్క మొదటి అధ్యాయపు అధ్యయనములోని విలువ ఏమిటి?

12. హెబ్రీ పత్రిక లేకుండా క్రైస్తవుల కొరకైన యేసుక్రీస్తు యొక్క యాజకత్వపు అనుదిన కార్యక్రమమును గూర్చి మనము ఎంత వరకు అర్థము చేసికుంటాము?